**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.11.2018.**

# ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడ్డ 51 మంది ఈవ్‌టీజర్‌లకు కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు, మహిళలకు భద్రత మరియు రక్షణ కలిగించేందుకు విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ కృషి చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా నగరంలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులను ఈవ్‌టీజింగ్ చేస్తున్న వ్యక్తులను "మహిళా రక్షక్" బృందాలు అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈ నేపథ్యంలో ఈ మధ్య కాలంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ కళాశాలు, స్కూల్స్ పరిసర ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన 51 మంది ఈవ్‌టీజర్స్‌కు ది. 21.11.2018న మహిళా పోలీస్‌స్టేషన్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు గారు మాట్లాడుతూ...కాలేజీ, స్కూల్స్ దగ్గర వుండి అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుత పరిస్థితులలో విధ్యార్థులు బేసిక్స్ గైడెన్స్ లేకుండా చదువుతున్నారని, తల్లి దండ్రులు ఎంతో కష్టపడి పిల్లలని చదివిస్తుంటే చాలా మంది భాధ్యత లేకుండా తిరుగుతున్నారని, తల్లి దండ్రులు సంపాదించే సంపాదన కన్నా వీరు చేసే ఖర్చు ఎక్కువగా వుంటుందని ఏసిపి గారు అన్నారు. తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించి చదువుకోవాలని ఈవ్‌టీజర్స్‌కు సలహా ఇచ్చారు. మరోసారి ఈవ్‌టీజింగ్‌కి పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని వారికి చెప్పడం జరిగింది. మైనర్ బాలికలను ప్రేమ పేరుతో వాళ్ళ తల్లి దండ్రులకు తెలవకుండా ఎక్కడికైన తీసుకువెళ్ళితే వాళ్ళ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈవ్‌టీజర్స్‌కు నిర్భయా చట్టం మరియు ఇతర చట్టాల గురించి వారికి తెలియజేయడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు, మహిళా మిత్ర కౌన్సిలర్‌లు శ్రీ నాగేశ్వరరావు, శ్రీ నారాయణ, శ్రీమతి రోజా, శ్రీమతి మాలతి, శ్రీమతి దుర్గాదేవి, శ్రీమతి ఈశ్వరమ్మ, శ్రీమతి సునీత, శ్రీమతి శివకుమారి మరియు మహిళా రక్షక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --